# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 23 సెప్టెంబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 44

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా

ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా

పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త

గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు.



## పండుగ వేళ పస్తులు ఉండాల్సిందేనా..!

గ్రామ పంచాయతీ కార్మికుల ఆవేదన.

కామారెడ్డి డిపిఓ కార్యాలయం ముట్టడి.

మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంపై ఆగ్రహం.

కార్మికుల ఆందోళనకు సీఐటీయూ మద్దతు.



## రహదారుల నిర్మాణానికి త్వరగా భూ సేకరణ

- భూ సేకరణ విషయంలో మానవీయ కోణం
- రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- చిన్నచిన్న కారణాలతో పనులు ఆస్యలం కారాదు
- రహదారుల నిర్మాణపై ఉన్నత స్థాయి సమీక్షలో సిఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ పక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలనురైతులకు వివరించి పక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు.

జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులువేగవంతంచేయాలని సూచించారు.



## పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్



## నగరంలో మరోమారు కుంభవృష్టి

భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని

భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు

పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు



## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి

బోనస్ ప్రకటన సందర్భంగా సిఎం వెల్లడి



## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు.

ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ

హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి

## పేదల ఇళ్లపై బుల్డోజర్లు



కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు


బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు.



## బంగారం ధరలు మరింత ప్రియం

వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు



## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య

విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది.

వేగుచుక్క

## బంగారం ధరలు మరింత ప్రియం



న్యూఢిల్లీ: బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం



హైదరాబాద్: ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ- టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర



హైదరాబాద్: తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు- భవిష్యత్ పెట్టు-బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక



న్యూఢిలీ: అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు.
భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి



**హైదరాబాద్:** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యుమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.
తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్- దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

## మహారాష్ట్ర, యూపిలను మించాలి

అమరావతి:ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు. వ్యవసాయరంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశుసంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు- సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు తీసుకున్నాం. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి మనం నెంబర్‌వన్ కావాలి’ అని సీఎం అన్నారు. అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఏపీలో ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉంచామని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నామని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు.
డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటు-న్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

అమరావతి: పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు- చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

# దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

మేడ్చల్: హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పెదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు-.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు- స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు.
ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటు-న్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు.
రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు-న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు.

వేగుచుక్క

# బతుకమ్మ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశం.

**వేగుచుక్క న్యూస్,కామారెడ్డి, సెప్టెంబర్ 22**



జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి మరియు పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు, బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, కలెక్టరేట్ లో సద్దుల బతుకమ్మ వరకు ప్రతీ రోజు ఒక డిపార్ట్మెంట్ బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30న సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు.

బతుకమ్మ పండుగ ఉత్సవాలకు జిల్లా నోడల్ అధికారిగా డిఆర్డిఓ అన్ని పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి "సెపక్ తక్రా" పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ.

**మహిళలు జట్టు ప్రథమ స్థానం.**

**పురుషుల జట్టు తృతీయ స్థానం.**

**వేగుచుక్క న్యూస్:**



సెపక్ తక్రా రాష్ట్ర స్థాయి పోటీల్లో నిజామాబాద్ జిల్లా క్రీడకారులు తమ ప్రతిభను చాటారు.మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 20 నుండి 22 వరకు జరిగిన 11 వ సెపక్ తక్రా సీనియర్ ఇంటర్ డిస్టిక్ మహిళల, పురుషుల టోర్నమెంట్లో జిల్లా మహిళల జట్టు ప్రథమ స్థానం, పురుషుల జట్టు తృతీయ స్థానం సాధించిందని జిల్లా సేపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి తెలిపారు. మహిళల జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి లీగ్ లో వరంగల్, నల్గొండ, ఆదిలాబాద్, రంగారెడ్డి పై విజయం సాధించి సెమీఫైనల్కు చేరుకుంది. సెమీఫైనల్ లో కరీంనగర్ జట్టుపై సునాయాసంగా విజయం సాధించి ఫైనల్ చేరుకుంది. ఫైనల్ మ్యాచ్లో హైదరాబాద్ జట్టుపై ఘన విజయం సాధించింది. హైదరాబాద్ జట్టులో అంతర్జాతీయ క్రీడాకారులు ఉండటం విశేషం. అయినా ఆ జట్టును ఓడించడంపై జిల్లా అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. పురుషుల జట్టు లీగ్ లో కరీంనగర్ వరంగల్ మెదక్ పై విజయం సాధించి సెమిస్ కు చేరుకుంది. సెమీఫైనల్ లో అదిలాబాదు పై ఓడిపోయి మూడవ స్థానం కనీసం చేసుకోంది. విజయం సాధించిన క్రీడాకారులకు వనపర్తి డిఎస్పి మరియు సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిక్క శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులు బహుమతులు అందుకోవడం జరిగింది. జిల్లా జట్ల విజయంపై సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కేశవ వేణు, గాధరి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, బాగా రెడ్డి సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉషాజ్యోతి" హైస్కూల్లో ఘనంగా "బతుకమ్మ" వేడుకలు.






**ఉత్సాహంగా పాల్గొన్న మహిళా టీచర్లు, విద్యార్థినిలు.**

**పండుగ విశిష్టతను వివరించిన పాఠశాల కరస్పాండెంట్ గిరిబాబు.**



**వేగుచుక్క న్యూస్,కమ్మర్పల్లి:**

మండల కేంద్రంలోని ఉషాజ్యోతి ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులు, మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గిరిబాబు మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక అని, బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని తెలిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ బృందంతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమములో పాఠశాల

ప్రధానోపాధ్యాయురాలు రూపశ్రీ, నిరోష, రూపాలి, సుమలత, వీణ, వినిత, సౌమ్య, రవీనా, వైష్ణవి, నిఖిత, స్రవంతి, విద్యార్థిని, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్లో "బతుకమ్మ" సంబరాలు.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

కలెక్టరేట్ లో "బతుకమ్మ" సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మాట్లాడారు. మహిళా ఉద్యోగులు సాంప్రదాయ ఆట, పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.





# సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్.

**విద్యార్థితో మద్యం తాగించి రూ.10వేల బిల్లు కట్టాలని సీనియర్ల ఒత్తిడి.**

**తీవ్ర మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య.**

**మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లా నారపల్లిలో ఘటన.**

**మేడ్చల్ జిల్లా:వేగుచుక్క న్యూస్:**



ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన, యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల విద్యా సంస్థల్లో ర్యాగింగ్ భూతం ఆగడం లేదు. తోటి విద్యార్థులను సీనియర్లు రాక్షసంగా వ్యవహరిస్తూ, జూనియర్లను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ కొందరి ప్రాణాలు పోవడానికి కారకులు అవుతున్నారు. తాజాగా సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజ్ సీనియర్ స్టూడెంట్స్ చేసిన పనికి బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోన్న విద్యార్థి బల వన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన మేడ్చల్ జిల్లాలోని నారపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్ గదిలో విద్యార్థి సాయితేజ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయితేజ మరణానికి కారణం సీనియర్లేనని తోటి విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అతడితో బలవంతంగా మద్యం తాగించి.. బార్లో రూ.10 వేల బిల్లు కట్టాలని సాయితేజపై ఒత్తిడి చేశారని పేర్కొన్నారు. దీంతో అతడు తీవ్ర మనస్తాపానికి గుర్తై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడి నట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. అంతకు ముందు అతడు తీసిన సెల్ఫీ వీడియో వెలుగులోకి వచ్చింది. కళాశాల యాజమాన్యం, తోటి విద్యార్థుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

# ఘనంగా "శ్రీ వారాహి దేవి" శోభాయాత్ర.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్:**

జిల్లాలోనే ప్రప్రథమంగా శ్రీ వారాహి దేవి ఆలయ నిర్మాణం అమ్మ వెంచర్లో నిర్మాణం జరుగుతుంది. జరుగుతోంది. కాగా ఈ అమ్మవారిక పంచలోహ నూతన విగ్రహాన్ని అమ్మవెంచర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రత్యేక శోభాయాత్రగా సోమవారం రాత్రి ఘనంగా తీసుకువచ్చారు. తీసుకురానున్నారు. భక్తజనులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మంచాల జ్ఞానేందర్ పాల్గొన్నారు.




# తెలంగాణ పూల జాతర !

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకులు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి.

ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు.ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలు.

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 22 :**




తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను జిల్లాలో వైభోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆయన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపధ్యంలో, జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో బతుకమ్మ శోభ ఉట్టిపడేలా వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేయాలని, ముఖ్య కూడళ్ళు, జన సంచారంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో హోర్డింగ్స్, బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలను, నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి వసతులను కల్పించాలని, పరిసరాలను శుభ్రం చేయించి ఆయా ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు, నీటి వనరుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 26న ఎడపల్లి మండలం అలీసాగర్ రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఉత్సవాన్ని అట్టహాసంగా నిర్వహిచడం జరుగుతుందని, ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, బాలికలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొనేలా చూడాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగే బతుకమ్మ ఉత్సవాలలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని, ప్రతీ రోజు ఒక శాఖ తరపున బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తేదీన సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాయకుల అరెస్టులను ఖండిస్తున్నాం.

**- టియుసిఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మికుల కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, తదితర డిమాండ్లపై సోమవారం చలో హైదరాబాద్ ఎస్పిడి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. కానీ ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసులతో అరెస్టులు చేయడాన్నీ టియుసిఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ తీవ్రంగా ఖండించారు. మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి నుండే నాన్ టీచింగ్ మహిళా వర్కర్స్, టియుసిఐ నాయకులను రాష్ట్రవ్యాప్తంగా నిజామాబాద్, అదిలాబాద్, నిర్మల్, నారాయణపేట్, పెద్దపల్లి, సూర్యపేట, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ జిల్లాలో అక్రమంగా అరెస్టు చేసి ఎస్పీడీ కార్యక్రమన్నీ విఫలం చేయడానికెనని స్పష్టమవుతుందన్నారు. ఈ ధర్నాను అడ్డుకోవడం అంటే రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో పోలీసులతో పాలన సాగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు, మాట్లాడే హక్కు, పోరాడే హక్కులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన కేజీబీవీ టి.యు.సి.ఐ నాయకులను బేషరత్తుగా విడుదల చేయాలని, నెలవారి వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, ఇతర డిమాండ్ల పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ రాజిలేని పోరు.

**బాధ్యతల్లో రాణించాలంటే విలేఖర్లు అధ్యయనం చేయాలి.**

**జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి.**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య.**

**వేగుచుక్క న్యూస్,వరంగల్, సెప్టెంబర్ 22**





జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఫెడరేషన్ రాజీ పడబోదని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య స్పష్టం చేశారు. జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని సూచించారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మూడో మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్యతో పాటు అతిథులుగా సంఘం రాష్ట్ర కార్యదర్శులు ఇ. చంద్రశేఖర్, బి. రాజశేఖర్, బి. దయాసాగర్, గుడిగ రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,
వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం ఫెడరేషన్ నాయకులు రాజీ పడరని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.

**వరంగల్ ఇన్చార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ,**

టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల సందర్భంగా వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, తమ సభ్యుల కోసం, జర్నలిస్ట్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు.
జీ. రఘు మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలకోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు తీర్మాణాలను చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా బాద్యులు సతీష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా నాయకులు ఈర్ల సురేందర్, గాయపు రాజు రెడ్డి, ఆనంతుల రమేష్, బోనాల సాంబయ్య, కిషన్ నాయక్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్ ఎన్నిక.**

టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారిగా గాయపు రాజురెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గడ్డం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, 15 మంది ఈసీ సభ్యుల ను ఎన్నుకున్నారు.

# పోలీస్ రికార్డుల్లో కులం వద్దు.

**హైకోర్టు ఆదేశాలతో యూపీ సర్కార్ నిర్ణయం.**

**ఎఫ్ఆర్, అరెస్ట్ మెమో, ఇతర డాక్యుమెంట్లలో వాడొద్దని ఆదేశం**

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు మినహాయింపు.**



లక్నో: పోలీస్ రికార్డుల్లో కుల ప్రస్తావన తీసుకు రాకూడదని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిం చింది. కుల వివక్ష నిర్మూలన కోసం అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో యూపిలోని యోగి ప్రభుత్వం అన్ని శాఖలకు ఆదేశాలిచ్చింది. ఎఫ్ ఐఆర్. అరెస్ట్ మెమో. ఇతర అన్ని పత్రాల్లో వ్యక్తి గుర్తింపుగా పేరు, తల్లిదండ్రుల పేర్లు మాత్రమే వాడాలని సూచించింది. పోలీస్ స్టేషన్ నోటీస్ బోర్డులు, వాహనాలు, సైన్ బోర్డులపై ఇప్పటికే ఉన్న కుల సంబంద గుర్తులు, నినాదాలు, ఇతరత్రా అన్నింటినీ తక్షణమే తొలగించాలని ఆదేశించింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఈ విషయంలో మినహాయింపు ఉంటుందదని స్పష్టం చేసింది. అదే విధంగా కుల ఆధారిత ర్యాలీలపై కూడా రాష్ట్ర వ్యాప్తంగా నిషేదం కొనసాగుతుందని తెలిపింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**ఛత్తీస్ ఘఢ్ ఎన్కౌంటర్ లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్ భద్రాచలం:**




మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ నారాయణ పూర్ జిల్లాలోని అబూజ్మాడ్ అడవుల్లో సోమవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు ఇద్దరు అగ్రనేతలు మృతి చెందారు. వారిలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రరెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసా మృతి చెందినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. కాగా, ఘటనా స్థలం నుంచి ఏకే 47తో పాటు పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు.

# కేజీబీవీ మహిళా సిబ్బంది పట్ల ప్రభుత్వం వివక్షత.

**కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్లకు, వేతనాలు పెంచాలి.**

**ఖాళీ పోస్టులు భర్తీచేసి, పనిభారం తగ్గించాలి.**

**యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్.**

**స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ వద్ద ధర్నా.**

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**




కేజీబీవీ మహిళా సిబ్బంది పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందని, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్లకు, వేతనాలు పెంచాలనీ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్ డిమాండ్ చేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్ల వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పనిభారం తగ్గింపు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) ఆధ్వర్యంలో సోమవారం స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ (ఎస్.పీ.డీ ఆఫీస్) ముందు ధర్నా నిర్వహించారు. ఎస్పీడీ నవీన్ నికోలస్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ, మహిళలపై వివక్షతను రూపుమాపడమే మా లక్ష్యం అంటూ, సాధికారత కావాలని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళలపై తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు ఇతర శాఖల రెసిడెన్షియల్ సిబ్బంది కంటే, ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ సిబ్బంది కంటే కూడా అతి తక్కువ వేతనాలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నదన్నారు. వీరీ వేతనాల పెంపు కోసం విద్యాశాఖ ఉన్నతాధికారులకు, ప్రజా భవన్ లో అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు, చివరకు ముఖ్యమంత్రికి విన్నవించినా వేతనాలు పెంచకపోవడం, సమస్యలు పరిష్కరించక పోవడం అన్యాయమన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లకు వెంటనే కనీస వేతనం రూ" 26వేలు అమలు చేయాలన్నారు. వర్కర్లు పనిభారంతో అవస్థలకు గురై, అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటైర్ రిమెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ" 5లక్షలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వీక్లీ ఆఫ్, డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. హెచ్ఎంఎస్ విధానం అమలునుండి అకౌంటెంట్లను తప్పించాలని లేదా కేర్ టేకర్ లను నియమించాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ఇన్స్ స్ట్రక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలనీ, రెండో ఏఎన్ఎంలను నియమించాలన్నారు. వర్కర్లకు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలనీ, కొత్తగా నియమింపబడి, సంవత్సర కాలంగా వేతనాలు రానివారి బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి కేజీబీవీ సిబ్బందికిస్తున్న పద్ధతిలోనే వేతనాలు పెంచి ఇవ్వాలనీ, గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. వీరి సర్వీస్ కాలానికి ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజి మార్కులు ఇవ్వాలని, చాలా ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న వీరి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, హేమలత, శశికళ, అరుణ్ కుమార్, లక్ష్మి, సహాయ కార్యదర్శులు షాహిద, వీరమని, మౌనిక, కాంతమ్మ, సభ్యులు మధుర, సుమలత, సునీత, సుశీల, శ్రీదేవి, అలివేలు, అశోక్, రమేష్, శోభ, సుజాత, స్వరూప, గంగామణి తదితరులు పాల్గొన్నారు .

# డివైడర్‌ను ఢీకొని కారుపై ఎగిరిపడిన మరో కారు.

## ఇద్దరు స్పాట్ డెడ్

**మహబూబ్ నగర్ జిల్లా, రాజాపూర్ వద్ద ఘటన.**

**మహబూబ్ నగర్ జిల్లా:వేగుచుక్క న్యూస్**



రాజాపూర్ మండల కేంద్రం 44వ జాతీయ రహదారి పై రెయిన్ బో హోటల్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి జిల్లాలోని పానల్ మండలం చిక్కేపల్లి గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ రెడ్డి(35) ఆయన మరదలు హారిక (25)కు బెంగళూరులో జాబ్ రావడంతో ఆమెను ఫ్లైట్ ఎక్కించడానికి హైదరాబాద్ బయలుదేరారు. రాజాపూర్ సమీపంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు అతి వేగంగా వస్తున్న మరో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి వీరు ప్రయాణిస్తున్న కారుపై పడింది. దీంతో కారులో ఉన్న రంజిత్ కుమార్ రెడ్డి, హారిక అక్కడికక్కడే మృతిచెందారు. స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ఆస్పత్రికి తరలించారు.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వర్ని చౌరస్తాలో అంబే భవాని కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి మాత ఆగమనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

# సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి.

**- లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



లయనిజంలోకి కొత్త వారిని తీసుకురావడం ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం ఉద్బోదించారు. లయన్స్ నిజామాబాద్ జోన్ అడ్వయిజరీ కమిటీ సమావేశం సోమవారం నగరంలోని సందీప్ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ వీరేశం ముఖ్యాతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ల బాధ్యులు నూతన సభ్యత్వంపై దృష్టి సారించాలని సూచించారు. లయన్స్ నిజామాబాదు రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్, జిల్లా అదనపు కోశాధికారి పి.లక్ష్మినారాయణ, జిల్లా చైర్మెన్ డి. యాదగిరి, రీజియన్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రీజియన్ పీఆర్వో చింతల గంగాదాస్, జోన్ చైర్మెన్లు, బొబ్బ నర్సింహరావు, దారం భూమన్న పాల్గొన్నారు.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్: రీజినల్ మేనేజర్ టి. జోస్నా ను ఖమ్మం డిపో నుండి కామారెడ్డి డిపోకు బదిలీపై వచ్చిన డిపో మేనేజర్ పి. దినేశ్‌కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.**

# పండుగ వేళ పస్తులు ఉండాల్సిందేనా..!



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 22:**



గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు పాటుపడుతూ, ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న తాము పండుగల వేళల కూడా వేతనాలు రాక పస్తులు ఉండాల్సిందేనా అని గ్రామ పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పంచాయతీ కార్యాలయాన్ని సీఐటీయూ నేతృత్వంలో ముట్టడించి, నిరసన తెలిపారు. కార్మికులను పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కామారెడ్డి డిఎల్ పిఓ శ్రీనివాస్ అక్కడికి వచ్చి ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన తర్వాతనే ఇస్తాం, మీరు ఏం చేసినా లాభం లేదు, మీరేం చేసుకుంటారో చేసుకోండి అని చెప్పడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో అక్కడే ఉన్న పోలీసులు కార్మికులను నచ్చజెప్పారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, అధికారులకు గత ప్రభుత్వం హయాంలో 15, 20 రోజులు ఆలస్యంగా వేతనాలు వేస్తేనే వారు గగ్గోలు పెట్టారన్నారు. అలాంటిది చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తే వారు ఎలా కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఎస్సీ, ఎస్టీ, బీసీలు కావడంతోనే వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల వేతనాలు అందించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**ఈనెల 28 వరకు వేతనాలు ఇచ్చేలా చూస్తాం: జిల్లా పంచాయతీ అధికారి మురళి.**

జిల్లా పంచాయతీ అధికారి వచ్చే వరకు ఆందోళన విరమించమని కార్మికులు పట్టుబట్టారు. దీనితో అక్కడికి వచ్చిన జిల్లా అధికారి మురళి మాట్లాడుతూ, టాక్సులు వసూలు చేసుకుని వేతనాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 32 జిల్లాలలో పరిస్థితి ఇలాగే ఉందని రాష్ట్రమంతటా వచ్చిన సమయంలోనే కామారెడ్డి జిల్లాకు వస్తాయని, అంతవరకు ఓపిక పట్టాలన్నారు. గ్రామాలలో టాక్సీల కోసం వెళ్తే ప్రజలు తిరగబడుతున్నారని కార్మికులు పేర్కొనడంతో ఒక నెల వేతనం ఈ నెల 28 వరకు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు

# గేమ్ ఛేంజర్



సిద్దిపేట:నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్‌లాంటిదని తెలిపారు. 2018లో తేమ తక్కుందని ఆయిల్ పామ్ సాగుకు ఐఐఓపీఆర్ అనుమతి ఇవ్వలేదని, కాళేశ్వరం నీటితో ఎండల్లోనూ చెరువులు, చెక్ డ్యాములు మత్తళ్లు దుంకినయ్ అని.. భూముల్లో తేమశాతం పెరగడంతో ఆయిల్ పామ్‌కు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇదంతా సాధ్యమైందా?

అని హరీశ్ ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వంటేరు ప్రతాపరెడ్డి, యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ

మనకు ఎమోషన్ అని.. ఈ ఫ్యాక్టరీ వేలాది మంది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువస్తుందన్నారు.

# సీతక్క చొరవతో 12 కోట్లతో విస్తరణ పనులు



తెలంగాణ: ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు కేటాయిస్తుంది. కేవలం నగరాలు, పట్టణాల్లో మాత్రమే కాక.. మండల, గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్ల విస్తరణ, అభివృద్ధికి ఫండ్స్ విడుదల చేస్తుంది. తాజాగా రేవంత్ సర్కార్ మంత్రి సీతక్క చేసిన రిక్వెస్ట్‌ని మన్నించి.. ఆ ప్రాంతంలో రోడ్లను వెడల్పు చేసేందుకు రూ.12 కోట్లు కేటాయించింది. దీంతో ఆ ప్రాంత రోడ్లకు మహర్దశ పట్టనుంది అంటున్నారు. కొత్త రహదారుల నిర్మాణం, ఉన్న వాటిని విస్తరించడం, అభివృద్ధి చేయడం కోసం భారీ ఎత్తున నిధులను కేటాయి స్తుంది. అలానే రాష్ట్రంలో హ్యామ్ రోడ్లు, గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకుంటుంది. ప్రధాన పట్టణాలు, నగరాల్లో మాత్రమే కాక.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నూతన రహదారుల నిర్మాణం, రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా రేవంత్ సర్కార్.. మంత్రి సీతక్క చొరవతో ఆ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు ఏకంగా 12 కోట్ల రూపాయలు కేటాయించింది. సర్కార్ నిర్ణయంతో ఆ ప్రాంతం రూపురేఖలు మారిపోనున్నాయి.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవతో మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండల కేంద్రంలోని రోడ్ల విస్తరణకు రేవంత్ సర్కార్ తాజాగా ఆమోదం తెలిసింది. ఈ ప్రాంతంలో రోడ్లు వెడల్పు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం 12 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో.. ఆర్ అండ్ బీ శాఖ ఇంజినీర్లు రోడ్ల విస్తరణ పనుల కోసం టెండర్లు పిలిచేందుకు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.

దీనిలో భాగంగా ఇల్లందు రోడ్డు 48వ కిలోమీటర్ రాయి నుంచి నర్సంపేట వైపు ఉన్న 50వ కిమీ రాయి వరకు రోడ్డును వెడల్పు చేయనున్నారు. దీంతోపాటు గుంజేడు రోడ్డులో డంపింగ్ యార్డ్ వరకు రోడ్డును వెడల్పు చేయనున్నారు. అలానే ఓటాయి రోడ్డు విషయానికి వస్తే.. భూర్కపల్లి వాగు వంతెన వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న రహదారిని 4 వరుసలుగా విస్తరించి.. మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. ఈ రహదారుల వెడల్పుకు ప్రత్యేక చొరవ చూపినందుకు గాను మంత్రి సీతక్కకు జిల్లా కాంగ్రెస్ నేతలు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

తెలంగాణలో నేషనల్ హైవేల నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై రాష్ట్రప్రభుత్వంతో చర్చించేందుకు గాను నేడు అనగా సోమవారం నాడు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు .. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ కానున్నారు. ఈ సమావేశంలో రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ, యుటిలిటీ ఛార్జీలు, అటవీ శాఖ నుంచి అనుమతులు వంటి అనేక సమస్యలపై చర్చించనున్నారు. అలానే హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీ-ఏపీ రాజధాని అమరావతి వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే వంటి భవిష్యత్తు ప్రాజెక్టులపై కూడా చర్చించనున్నట్లు సమాచారం.

కొన్ని రోజుల క్రితమే సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్-అమరావతి ఎక్స్‌ప్రెస్ వేపై చర్చించేందుకు కేంద్ర మంత్రి గడ్కరీని కలిశారు. విభజన హామీల్లో భాగంగా తెలంగాణ, ఏపీ మధ్య 12 వరుసల హైవే నిర్మించాలని రేవంత్ రెడ్డి కోరిన సంగతి తెలిసిందే.

# కూల్‌డ్రింక్ అనుకొని

హైదరాబాద్: మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటు చేసుకు ంది. కూల్ డ్రింక్ అని భ్రమపడి ఓ వ్యక్తి యాసిడ్ తాగి ప్రాణాలు కోల్పోయాడు. భోజనం తర్వాత కూల్‌డ్రింక్ అనుకొని ప్రమాదకర యాసిడ్ తాగి.. ఒడిశాకు చెందిన సుశాంత్ కుమార్ సాహు (43) చనిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన సుశాంత్ కుమార్ సాహు, అతని భార్య సుమిత్రా సాహు ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చి రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. సుశాంత్ స్థానికంగా టీకొట్టు నిర్వహిస్తుం డగా.. అతని భార్య సుమిత్రా ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోం ది. ఇటీవల సుమిత్రా ఇంట్లో ఖాళీగా ఉన్న ఒక కూల్ డ్రింక్ డబ్బాలో యాసిడ్‌ను నింపింది. ఈ నెల 19న మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత.. సుశాంత్ వంటగదిలోకి వెళ్లి దాహంగా ఉందని కూల్ డ్రింక్ అనుకొని ఆ డబ్బాలో ఉన్న యాసిడ్‌ను తాగాడు. యాసిడ్ తాగిన వెంటనే సుశాంత్ అపస్మా రక స్థితిలోకి వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని సమీపంలోని ఒక చిన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమిం చడంతో మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సుశాంత్ మృతి చెందాడు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుర్ఘటనతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

**బస్సు ఢీకొని వ్యక్తి మృతి**

బైక్‌పై వెళ్తున్న ఒక వ్యక్తిని గుర్తుతెలి యని బస్సు ఢీకొట్టడంతో అతను అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేందర్‌నగర్ వద్ద ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలా నికి చెందిన మెరుగోజు నాగేష్ చారి అనే కార్పెంటర్ గత పదేళ్లుగా జవహర్‌నగర్‌లోని ఆదర్శనగర్‌లో నివాసం ఉంటున్నారు. అతనికి భార్య అనిత, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో నాగేష్ చారి తన ద్విచక్రవాహనంపై దమ్మాయిగూడ నుంచి బాలాజీనగర్ వైపు వస్తున్నా రు. చెన్నాపురం దేవేందర్‌నగర్ సమీపంలోకి రాగానే ఎదురుగా వేగంగా వస్తున్న ఒక బస్సు అతడి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగేష్ చారి తీవ్రంగా గాయపడి, అక్కడికక్కడే మరణించా రు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించా రు. మృతుడి ద్విచక్రవాహనం ఆధారంగా వివరాలు సేకరించారు.

# 9 గ్రామాల రైతుల చేతికి 3 వేల ఎకరాల భూములు



సూర్యాపేట: జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లోని సీలింగ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. ధరణి పోర్టల్ వల్ల చిక్కుల్లో పడ్డ రైతులకు భూభారతి చట్టం వల్ల పరిష్కారం లభించింది. సుమారు 3 వేల ఎకరాల భూములు రైతుల చేతికి రానున్నాయి. ఈ రెండు మండలాల్లోని 9 గ్రామాల రైతులు 50 ఏళ్లుగా ఈ భూములను సాగు చేసుకుంటున్నా పట్టాలు రాక ఇబ్బంది పడుతున్నారు. రైతు బంధు, క్రాప్‌లోన్లకు దూరమయ్యారు. అయితే తాజాగా భూభారతి చట్టంతో ఈ రైతులకు పట్టాలు ఇచ్చేందుకు మార్గం సుగమం అయ్యింది. ధరణి పోర్టల్ వచ్చాక సూర్యాపేట జిల్లా, నూతనకల్, మద్దిరాల మండలాల్లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 1800 ఎకరాల భూములతో పాటుగా మరో 1200 ఎకరాల భూములను సైతం ధరణి పోర్టల్‌లో సీలింగ్ కింద నమోదు చేశారు. దీంతో రెండు మండలాల్లోని 9 గ్రామాల్లో ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులు.. చాలా సంవత్సరాల నుంచి రైతు బంధు, క్రాప్ లోన్లు అందక ఇబ్బంది పడ్డారు.

# రూ.లక్షకు 40 వేలు కడితే చాలు, 60 వేలు మాఫీ



తెలంగాణ: ప్రభుత్వం ఇప్పటికే అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అయితే ఇప్పటికీ చాలా మంది రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేకపోవటంతో వాటిని సరిగా ఉపయోగించుకోవటం లేదు. రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడానికి, కూలీల కొరత సమస్యను అధిగమించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 'సబ్-మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్' పథకాన్ని తిరిగి ప్రారంభించాయి. ఈ పథకం కింద రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను భారీ రాయితీపై అందించనున్నారు. ముఖ్యంగా ఈసారి మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం విశేషం.

వ్యవసాయ రంగంలో పెరుగుతున్న శ్రామికుల కొరత, వ్యవసాయ పనులకు ఎద్దులపై ఆధారపడటం తగ్గిన నేపథ్యంలో ఈ పథకం కీలకంగా మారనుంది. గతంలో ఈ పథకం అమల్లో ఉన్నప్పటికీ.. ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల కాకపోవడంతో కొన్నేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రైతులు ఓపెన్ మార్కెట్లో అధిక ధరలకు యంత్రాలను కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోయారు. ఇప్పుడు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో.. రైతులు ఈ పథకంపై ఆశలు పెట్టుకున్నారు. ఈ పథకంలో భాగంగా ఒక యూనిట్ యంత్రం కొనుగోలు వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులను భరిస్తాయి. సబ్సిడీలు కేటగిరీల వారీగా మారుతాయి. సాధారణ, చిన్న, సన్నకారు మహిళా రైతులకు 60 శాతం రాయితీ ఇస్తారు. పెద్ద రైతులకు 40 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ పురుష రైతులకు 60 శాతం రాయితీ కల్పించనున్నారు. సాధారణ పురుష రైతులకు 50 శాతం రాయితీ ఇస్తారు. ఈ నిబంధనల ద్వారా ప్రభుత్వం మహిళా రైతులను ప్రోత్సహించడంతో పాటు, చిన్న, సన్నకారు రైతులపై ఆర్థిక భారం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద రోటోవేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, పెట్రోల్ పంపులు, కల్టివేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, విత్తనాలు విత్తే యంత్రాలు, ఇతర ట్రాక్టర్ ఆధారిత వ్యవసాయ పరికరాలు అందించనున్నారు. అంటే మహిళా రైతులకు అయితే రూ. లక్ష విలువైన యంత్ర పరికరం రూ.40 వేలకే రానుంది. రూ.60 వేలు మాఫీ అవుతాయి. ఈ పరికరాలు రైతుల శ్రమను, సమయాన్ని తగ్గించడంతో పాటు, ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుతాయి.

రాయితీపై యంత్రాలను పొందాలనుకునే మహిళా రైతులు ఈ నెల అక్టోబర్ 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు ఈ పత్రాలను జతచేయాలి. ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా నంబరు, కుల ధ్రువీకరణ పత్రం (వర్తించినచో), పాస్‌పోర్ట్ సైజు ఫోటో,

భూమి పత్రాల నకలు. ఈ దరఖాస్తులను తమ మండలంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగం మరింత యాంత్రీకరణకు నోచుకుంటుందని, రైతులు ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేసి లాభాలు పొందుతారని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.